

క్షయవ్యాధి నిర్మూలనకు బిసిజి టీకా

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

క్షయవ్యాధి నిర్మూలనకు బిసిజి టీకా ఎంతో ఉపయోగపడుతుందని మదనపల్లె టిడి సూపర్‌వైజర్ ప్రభాకర్ అన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో బిసిజ టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు బిసిజి టీకా వేసుకున్నారు. అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ 18 ఏళ్ల పైబడి మూడేళ్లు టిబి మందుల మింగిన వారి కుటుంబ సభ్యులు, పొగ త్రాగేవారు, 60 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరు ఈ బిసిజి టీకా వేసుకోవాలని తెలియజేశారు. ఈ టీకా సురక్షితమన్నారు. ఎవరు ఎలాంటి అపోహలకు వెళ్లకుండా ప్రతి ఒక్కరూ టీకాను సద్వినియోగం చేసుకొని క్షయ వ్యాధి దరి చేరకుండా చూసుకోవాలన్నారు. పాత్రికేయులు పలువురికి స్ఫూర్తిగా నిలుస్తూ అవగాహన కల్పిస్తూ స్వయంగా వారే టీకాలు వేసుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. ప్రతి సోమ, గురువారం సచివాలయాల్లో బిసిజి టీకా అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో పాత్రికేయులు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

దాడులు ఆపండి..

వ్యవస్థను గాడిలో పెట్టండి

- భయానక వాతావరణం సృష్టిస్తున్నారు
- ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి
- దాడిలో గాయపడిన వైసిపి కార్యకర్తకు మాజీ సిఎం జగన్ పరామర్శ



వైసిపి కార్యకర్తను పర్మారిస్తున్న వై.ఎస్. జగన్

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్రంలో మును పెన్నడూ లేని చెడు సంప్రదాయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాంది పలికారని పద్ధతి మార్చుకోవాలని మాజీ సిఎం, వైసిపి రాష్ట్ర అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి హెచ్చరించారు. వేంపల్లెలో టిడిపి నాయకుల దాడిలో గాయపడిన వైసిపి కార్యకర్త వేంపల్లి అజయ్ కుమార్‌రెడ్డి రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కడపకు మూడు రోజుల పర్యటన నిమిత్తం వచ్చిన జగన్ విషయం తెలుసుకుని శనివారం దాడిలో గాయపడిన వైసిపి కార్యకర్తలను రిమ్స్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం జగన్ మీడియాతో మాట్లాడుతూ అజయ్‌కుమార్‌రెడ్డి వైసిపికి ఓటు చేశాడన్న ఒకే ఒక్క కారణంతో దాడి చేశారని పేర్కొన్నారు. దాడులో ఏమి సాధిస్తారని ప్రశ్నించారు. ఎన్నికల తరువాత పులివెందులలో ఇలాంటి దాడులు గతంలో ఎన్నాడు లేవని తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత దాడులను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. దీని ద్వారా ఏమి సాధిస్తారని ప్రశ్నించారు. శిశుపాలుని పాపాలు లెక్కకట్టినట్లు చంద్రబాబు పాపాలు లెక్క కడుతున్నామని తెలిపారు. భవిష్యత్తులో అదే టిడిపికి తిప్పికొడుతుందని హెచ్చరించారు. వైసిపికి ఓటేశారని 20 ఏళ్ల పిల్లాడిని దారుణంగా కొట్టారని పేర్కొన్నారు. చంద్రబాబు రాష్ట్రంలో భయాకన వాతావరణం సష్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మీరువేసే ఈబీజం, సాంప్రదాయం మళ్లీ టిడిపి కార్యకర్తలకు చుట్టుకుంటుందని తెలిపారు. చంద్రబాబు అనుకుంటున్నాడు భయాందోళనకు గురిచేసి వైసిపి కార్యకర్తలకు కొట్టడం ద్వారా ఏదో ఆనందం పొందాలనుటున్నారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా బయాన్ని సృష్టించాలని చూస్తున్నారని పేర్కొన్నారు. చెడు సంప్రదాయానికి నాంది పలుకుతున్నారు, దయచేసి ఆపండని. ఆపకపోతే మాత్రం ఎల్లకాలం మీరే అధికారంలో ఉండరు, అధికారం మారిన రోజున ప్రజలు బాబు అన్యాయాలను చూసి శిశుపాలు పాపాలు పండినట్లుగా పాపాలు వేకంగా పండుతున్నాయని హెచ్చరించారు. అధికారం మారిన రోజున ఈ సంప్రదాయబాబుకే చుట్టుకుంటుందని చెప్పారు. ఈ దెబ్బలు తిన్న వారు మళ్లీ అటువైపు వారిని ప్రతికారం తీసుచుకునేందుకు మీరే బీజం వేస్తున్నారన్నారు. ఇది సరైన పద్ధతి కాదని, నాయకులుగా ఉన్న మనలాంటి వారు ప్రోత్సహించకూడదని పేర్కొన్నారు. అధికారం మారిన రోజున అవి చంద్రబాబుకు చుట్టుకుంటాయని తెలిపారు. టిడిపి కూటమి మోసపూరిత వాగ్దానాల వల్లే పది శాతం ఓట్లు అధికాంగా పడ్డాయని గుర్త చేశారు. రైతు భరోసా, నిరుద్యోగ భతి ఏమైందని నిలదీశారు. దాడులపై కాకుండా ఇచ్చిన హామీలపై దష్టిసారించాలని హితవు పలికారు. నాయకులుగా ఉన్న మనం ఎప్పుడూ ఇలాంటి దాడుల సంస్కతిని ప్రొత్సహించే పరిస్థితి రాకూడదని పేర్కొన్నారు. నిరుద్యో భృతి, మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు సరిగా అందడంలేదూ, బ్యాకులు సరిగా సరఫరా కావడంలేదన్నారు. ఇచ్చేవారు సరిగా ఇవ్వడం లేదు, వ్యవస్థ ఏది సరిగా జరగడం లేదని చెప్పారు. వ్యవస్థను ఆడిలో పెట్టాలని కోరారు. మహిళలకు రూ.1,500 చెల్లింపు, రైతులకు రైతు భరోసా, విద్యార్థులకు బడులు ప్రారంభమయ్యాయి అమ్మ ఒడి అందలేదన్నారు. ఇవన్ని చేయకుండా దాడుల చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఎప్పటికైన శిశుపాలు పాపాలు పండుతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, ఆర్‌టిసి మాజీ చైర్మన్ మల్లిఖార్జునరెడ్డి, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

జగన్‌ను కలిసేందుకు పోటెత్తిన జనం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డిని కలిసేందుకు జిల్లాలోని నలుమూలల నుంచి జనం పోట్టెత్తారు. పులివెందులకు సాయంత్రం 6 గంటలకు జగన్ చేరుకున్నారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి జిల్లాలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచారు. అధిక సంఖ్యలో జనాల రావడంతో జగన్‌ను కలిచేందుకు ప్రముఖులకు ముందు అవకాశం ఇవ్వడంతో సామాన్యులు కలవలేక పోయారు చేసేది ఏమి లేక వెళ్ళిపోయారు. మూడు రోజులపాటు పులివెందుల క్యాంపు కార్యాలయంలోనే ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రతి ఒక్కరిని కలిసేందుకు వీలు కల్పించడానికి ప్రజా దర్బార్ నిర్వహించనున్నారు. కార్యక్రమంలో కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్.అవినాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గండికోట శ్రీకాంత్ రెడ్డి, జిల్లాలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విహారం.. విషాదం







రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన యువకులు



ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన కారు

- ఘోర రోడ్డు ప్రమాదం
- నలుగురు యువకులు దుర్మరణం
- ఒకరికి తీవ్ర గాయాలు.. పరిస్థితి విషమం
- టిప్పర్‌ను వేగంగా ఢీకొన్న కారు
- మృత్యువులోనూ వీడని స్నేహబంధం
- మృతులందరిదీ కడప నగరం



ఆంజనేయులు నాయక్ | జితేంద్ర కుమార్ | పఠాన్ అఫ్రోజ్‌ఖాన్ | షేక్ అలీం

ప్రజాశక్తి-రాయచోటి టౌన్/రామాపురం

దురదృష్టం వెంటాడింది. విహారయాత్ర కాస్త విషాదయాత్రగా మారింది. అన్నమయ్య జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు స్నేహితులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. శనివారం తెల్లవారుజామున ఒంటి గంట ప్రాంతంలో కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిలోని రామాపురం మండలం కొండవాండ్లపల్లి వద్ద ఈ ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళితే...కడప నుండి ఐదుగురు స్నేహితులు గువ్వలచెరువు ఘాట్ వద్దకు విహారయాత్రకు వెళ్లి ఆనందంగా గడిపారు. ఓ స్నేహితుని కోరిక మేరకు గువ్వల చెరువులో ప్రసిద్ధిగాంచిన పాలకోవా తినడానికి వెళ్ళగా అక్కడి నుంచి మరో స్నేహితుడు రాయచోటిలోని తమ బంధువులతో కలిసి వెళ్దాం అనడంతో రాయచోటికి వెళ్తుండగా మార్గ మధ్యంలో టిప్పర్ లారీని అతివేగంగా వెనుక నుంచి కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న పఠాన్ అఫ్రోజ్ ఖాన్(30), షేక్ అలీం(28), పూజారి ఆంజనేయులు నాయక్(28), జితేంద్ర కుమార్ (24) నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందాగా షేక్ ఖాదర్‌బాషా పరిస్థితి విషమంగా ఉండడంతో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిర్లక్ష్యపు ప్రయాణానికి నాలుగు ప్రాణాలు గాల్లో కలిసాయి. పఠాన్ అఫ్రోజ్ అలీఖాన్ కత్తర్ దేశంలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. షేక్ అలీమ్ ఫొటో స్టూడియో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి భార్య, కుమారుడు ఉన్నారు. పూజారి ఆంజనేయులు నాయక్ కడప జిల్లాలోని కమలాపురం పోలీసుస్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నారు. జితేంద్ర కుమార్ ల్యాబ్ టెక్నీషియన్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మృతులు కడప నగరానికి చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని ప్రమాద స్థలాన్ని చూస్తే తెలుస్తుంది. ప్రమాద ఘటన సమాచారం అందుకున్న పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. నలుగురు స్నేహితులు ఒకే ఘటనలో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యుల రోదనలు మీన్నంటాయి. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



ప్రమాద తీరును పోలీసులను అడిగి తెలుసుకుంటున్న మంత్రి 'మండిపల్లి'

మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ

రోడ్డు ప్రమాదం విషయం తెలుసుకున్న రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబ సభ్యులకు పరామర్శించారు. మృతి చెందిన వారికి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబాలకు రూ.25 వేల చొప్పున తన సొంత నిధులతో మండిపల్లి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయాన్ని అందించారు. రోడ్డు ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి సహాయం అందిస్తామని బాధ్యత కుటుంబాలకు హామీ ఇచ్చారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు : మంత్రి

వాహనదారులు అతివేగంగా ప్రయాణించి ప్రాణాలకు హాని తెచ్చుకోరాదని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. రామాపురం మండలం, చిట్లూరు గ్రామ సమీపంలో కారు, ట్యాంకర్ ఢీకొని జరిగిన ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప-చిత్తూరు జాతీయ రహదారిలో వాహనదారులు అతివేగంగా ప్రయాణించడంతో తరచూ ప్రమాదాలు జరుగుతుంటాయన్నారు. వాహనదారులు అతివేగంగా ప్రయాణించి తమ ప్రాణాలకు హాని తెచ్చుకోరాదన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాణం ఎంతో విలువైనదని, రోడ్డు ప్రమాదాల మూలంగా ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా ఇకనుంచి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలన్నారు. ప్రమాదాల బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, కల్వర్టులు, రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ లేకుండా వాహనాలను నడపడం చాలా ప్రమాదకరమని అత్యధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోవడం జరుగుతోందన్నారు. జనాభాతో పాటు వాహనాల వినియోగం కూడా పెరుగుతున్న నేపథ్యంలో రవాణా శాఖ, అనుబంధ శాఖల అధికారులు రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి వాహన ప్రమాదాలను అరికట్టే దిశగా పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలన్నారు.

కడప-రాయచోటి ఘాట్లో సొరంగ మార్గం

కడప-రాయచోటి ఘాట్ రోడ్డులో త్వరలో సొరంగం తవ్వి నాలుగు వరుసల రహదారి నిర్మించేందుకు చర్యలు తీసుకోనున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. త్వరలో పనులు ప్రారంభించి ఈ ప్రాంతవాసుల చిరకాల కలను నెరవేరుతుందని తెలిపారు. సొరంగ మార్గం ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంతంలో చాలావరకు ప్రమాదాలను నివారించవచ్చునన్నారు. రాబోయే రోజులలో వాహనదారుల సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

ఇసుక లభ్యతపై పారదర్శకంగా చర్యలు : జెసి



మిల్లర్ల సమావేశంలో మాట్లాడుతున్న జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలోని వినియోగదారులకు ఇసుక లభ్యతపై ఎలాంటి సమస్యలు లేకుండా మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం విజయవాడలోని సిఎస్ క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరజ్ కుమార్ ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్రంలో ఇసుక విధానం అమలుపై సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు రాయచోటి కలెక్టరేట్ నుంచి జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఇసుక పాలసీ, ప్రస్తుత ఇసుక కార్యకలాపాల స్థితిగతులను ముఖ్యమంత్రి సమీక్షించారని చెప్పారు. గతంలో అప్‌గ్రేడ్ చేసిన కొత్త ఇసుక విధానం 2021 అమలుకు సంబంధించి కొన్ని ముఖ్యమైన సమస్యలున్నాయని ముఖ్యమంత్రి దృష్టికి వచ్చిందని, లక్ష్యాలను చేరుకోవడానికి కొత్త విధానాన్ని రూపొందించాలని సూచించారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా సుప్రీం కోర్టు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను అనుసరించి ఇసుక తవ్వకాల వల్ల పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి అన్ని పర్యావరణ నిబంధనలు పాటించాలని తెలిపారు. సరసమైన ధరలకు ఇసుకను ఏడాది పొడవునా వినియోగదారులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించినట్లు పేర్కొన్నారు. ఇందు కొరకు జిల్లాలలో సమర్థవంతమైన విజిలెన్స్ మానిటరింగ్ మెకానిజం ద్వారా అక్రమ ఇసుక తవ్వకాలను, రవాణాను నిరోధించాలన్నారు. ఇసుక కార్యకలాపాలపై పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని అలాగే ఇసుక అసలు వెలికితీత పరిమాణాన్ని ధృవీకరించే మెకానిజం కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు. త్వరలో సమగ్ర ఇసుక విధానం-2024 రూపొందించబడే వరకు వినియోగదారులకు ఇసుక లభ్యత ఉండేలా సంబంధిత అధికారులతో ఒక మధ్యంతర యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని సీఎస్ పేర్కొన్నారు. అనంతరం పలు అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జాయింట్ కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఇసుక పాలసీ అమలుపై రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలన్నారు. జిల్లాలో ఉన్న ఇసుక రీచ్‌లు, డిపోలలో ఉన్న ఇసుక లభ్యత, ఇసుక రేటు తదితరాలపై సమగ్ర నివేదికను రూపొందించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇసుక పాలసీలో అనుసరించే విధి విధానాలను ప్రజలకు అవగాహన కలిగించేలా చర్యలు తీసుకోవాలని జెసి పేర్కొన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ సత్యనారాయణరావు, అధికారులు పాల్గొన్నారు.

మిల్లర్లు సామాజిక బాధ్యత భావించాలి

మిల్లల్లో మిల్లర్లు వ్యాపారస్తులు సామాజిక బాధ్యతగా భావించాలిని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ కలెక్టరేట్లో సమావేశ మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లర్లు, టోకు వర్తకులు, పప్పు ధాన్యముల టోకు వర్తకులతో సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ప్రస్తుతం సంవత్సరం బియ్యం, కంది పప్పు ధరలు పెరిగినవని కావున మిల్లర్లు, వ్యాపారస్తులు సామాజిక బాధ్యత గా భావించి బియ్యం, కంది పప్పు ధరలు తగ్గించి ప్రత్యేక కౌంటర్ల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచమని ఆదేశించినారు. కంది పప్పు కిలో రూ.162 చొప్పున మనిషికి గరిష్టంగా కిలో, అర్‌ఎన్‌ఆర్ రకం పచ్చి బియ్యం కిలో రరూ.52 చొప్పున ప్రతి వ్యక్తికి గరిష్టంగా 5 కిలోలు ప్రత్యేక కౌంటర్ల ద్వారా పంపిణీకి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కందిపప్పు విషయములో ప్రభుత్వం నిర్దేశించిన స్టాక్ పరిమితులకు మించి నిల్వలు కలిగియున్నచొ కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశం జిల్లా పౌర సరఫరాల అధికారి, సహాయ సంచాలకులు మార్కెటింగ్, జిల్లా మేనేజర్, పౌర సరఫరాల సంస్థ, సహాయ సంచాలకులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టర్ చామకూరి శ్రీధర్ బాధ్యతల స్వీకరణ



ప్రజాశక్తి - రాయచోటి

అన్నమయ్య జిల్లా కలెక్టర్‌గా నియమితులైన చామకూరి శ్రీధర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించనున్నారు. జిల్లా అధికారిక సమాచారం మేరకు ఉదయం 11.30 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టనున్నారు. కలెక్టరేట్ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మేరకు ప్రజా సంబంధాల శాఖ పత్రికా ప్రకటన విడుదల చేసింది.

మెడికల్ విద్యార్థుల ఆశలపై నీళ్లు

సర్వజన బోధనాస్పత్రికి కేంద్రం అనుమతి నిరాకరణ - ఆందోళనలో విద్యార్థులు



మదనపల్లె సర్వజన బోధన ఆసుపత్రి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఈ ఏడాది నీట్ పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థుల ఆశలపై కేంద్రం నీళ్లు చల్లింది. గత వైసిపి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్‌కు ఐదు కొత్త మెడికల్ కాలేజీలు మంజూరు చేశారు. మదనపల్లె పట్టణానికి మెడికల్ కాలేజీ మంజూరైంది. ఆరోగ్యవరం సమీపంలో మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు శరవేగంగా చేపట్టినా మరో రెండు, మూడేళ్లు నిర్మాణాలు పూర్తయ్యే పరిస్థితులు ఉన్నాయి. ఎలాగైనా సరే 2024-2025లో మదనపల్లె మెడికల్ కాలేజీని ప్రారంభించాలని ఉద్దేశంతో అప్పటి సర్కార్ మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రి భవనంపై తాత్కాలిక భవనం ఏర్పాటు శరవేగంగా చేపట్టి 90 శాతం పనులు పూర్తి చేశారు. సర్వజన బోధనాసుపత్రిగా మార్పు చేసి ప్రొఫెసర్లు, హెచ్‌ఒడిలు, అన్ని విభాగాల వైద్యులను నియమించి వైద్య సేవలను విస్తృతం చేశారు. ఇటీవల కాలంలోనే మెడికల్ కాలేజీ నిర్వహణ నిమిత్తం సుమారు 200 మందికిపైగా సిబ్బంది నియామకాలు చేపట్టారు. ఈ క్రమంలో పది రోజుల క్రితం కేంద్రం నుంచి ఢిల్లీకి చెందిన ఐదుగురు సభ్యుల ఎన్‌ఎంసి బృందం మదనపల్లె సర్వజన బోధనసుపత్రిలో పర్యటన చేసింది. ఇక్కడ మెడికల్ కాలేజీ నిర్వహించేందుకు సరైన అనుమతులు ఉన్నాయా లేవా అన్న కోణంలో అధ్యయనం చేసి పరిశీలన చేసి కేంద్రానికి నివేదిక సమర్పించింది. ఈ నేపథ్యంలో మెడికల్ కాలేజీ నిర్వహణకు అవసరమైన భవనాలు, అవసరమైన వాతావరణం నిబంధనల ప్రకారం ఇక్కడ లేవని నివేదికలో తెలపడంతో ఈ ఏడాది మదనపల్లె మెడికల్ కాలేజీ నిర్వహణకు అనుమతులు నిరాకరిస్తూ కేంద్రం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ విషయమై మదనపల్లె మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ జమునను ప్రజాశక్తి వివరణ కోరగా ఈ ఏడాది కాలేజీ నిర్వహణకు అనుమతులు నిరాకరించినట్లు తమకు సమాచారం వచ్చిందని తెలియజేశారు.

వెంగమాంబపురం మీదుగా బస్సులు నడపాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పెనగలూరు మండలం వెంగమాంబపురం, హరిజనవాడ, అరుంధతివాడ, దామనచర్ల మీదుగా ఆర్‌టిసి బస్సులు నడపాలని ఆ గ్రామస్తులు శనివారం రాజంపేట ఆర్‌టిసి డిపో మేనేజర్ రమణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ బస్సు సౌకర్యం లేక నాలుగు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పట్టణాలకు వెళ్లాలంటే బస్సు కోసం మూడు కిలోమీటర్లు నడవాల్సి వస్తుందని ఆవేదన చెందారు. ప్రతిరోజు కనీసం ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. డిపో మేనేజర్ రమణ మాట్లాడుతూ ఇప్పటికే రాజంపేట నుండి సిరివరంకు ప్రతి రోజు నాలుగు సర్వీసులు నడుపుతున్నామని, మరలా ఆ ప్రాంతానికి వచ్చి పరిశీలించి మరొక బస్సు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వెంగమాంబపురం ప్రజలు నరసింహా, రామయ్య, సుబ్బరాయుడు, సుబ్బ నరసయ్య, శివ, వెంకటేష్, గోవర్ధన్, విజయ్ కుమార్, ఈశ్వరయ్య, దామంచర్ల, హరిజనవాడ, అరుంధతి వాడ ప్రజలు పాల్గొన్నారు.



డిఎంకు వినతి పత్రం సమర్పిస్తున్న వెంగమాంబపురం ప్రజలు



కెవికెలో మొక్కలను పరిశీలిస్తున్న ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సంచాలకులు

నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలి

ప్రజాశక్తి-కలికిరి

రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలని ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ సంచాలకులు డాక్టర్ ముకుందరావు, డాక్టర్ ప్రమీలరాణిలు కెవికె శాస్త్రవేత్తలకు సూచించారు. శనివారం కలికిరి కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కెవికెలోని ప్రదర్శన క్షేత్రాలైన వేరుశనగ విత్తనోత్పత్తి, పది రకాల వేరుశనగ క్షేత్రం, సమగ్ర కోళ్ళు, గొర్రెల పెంపకం, వర్మీ కంపోస్టు, నర్సరీలో పెంచుతున్న మామిడి అంటు మొక్కలు, అజోల్లా పెంపకం సందర్శించారు. శాస్త్రవేత్తలతో మాట్లాడి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా విస్తరణ సంచాలకులు మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని కెవికెలో కూడా క్షేత్ర దినోత్సవాలు, ప్రథమ శ్రేణి ప్రదర్శనలో నిర్వహించి, రైతులకు వ్యవసాయంలో నూతన టెక్నాలజీపై అవగాహన కల్పించాలని తెలిపారు. పండు ఈగ బుట్టలు, మామిడి ఫ్రూట్ కవర్స్ తెందుబాటులో పెట్టాలని శాస్త్రవేత్తలకు ఆదేశించారు. కార్యక్రమంలో కెవికె కో-ఆర్డినేటర్ డాక్టర్ జిఎస్ పాండురంగ, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం

ప్రజాశక్తి-చిన్నమండెం

మండల పరిధిలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. సకాలంలో వర్షాలు పడటం వలన స్వచ్ఛమైన ఆక్సిజన్, పర్యావరణ సమతుల్యం అవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరు మీద ఒక్క ఒక మొక్క నాటి ఆ మొక్క వృక్షం అయ్యేంత వరకు రక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ఎస్‌పిఒ నవీన్‌కుమార్, సుబ్బరా యుడు కళాశాల ఆవరణంలోని పిచ్చి మొక్కలు కలు పును, విద్యార్థుల సహాయంతో నిర్మూలించి గ్రామ పెద్దల సహకారంతో మొక్కలను నాటా రు. కార్యక్రమంలో పీడీ రామాంజనేయులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎంఇఒ రెడ్డిశేఖర్‌కు వినతి పత్రం అందిస్తున్న తల్లిదండ్రులు

3, 4, 5 తరగతులను విలీనం చేయొద్దు

- పునరాలోచించాలని తల్లిదండ్రుల విజ్ఞప్తి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండల పరిధిలోని గట్టు ప్రాథమిక పాఠశాలలోని 3,4,5 తరగతుల పిల్లలను సమీపంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విలీనం చేయడం జరిగిందని విద్యాశాఖ అధికారులు రెడ్డిశేఖర్, భీమేశ్వరరావులు తెలిపిన సంగతి విదితమే. ఈ రహదారి మార్గంలో చిన్నపిల్లలు ఉన్నత పాఠశాలకు వెళ్లడానికి ఇబ్బందికరమని,కావున మూడు,నాలుగు,ఐదు తరగతులను గట్టు ప్రాథమిక పాఠశాలలోనే కొనసాగించవలసిందిగా విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం ఎంఇఒకు వినతిపత్రం అందించారు. పిల్లల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తరగతుల విలీనాన్ని ఆపాలని కోరారు. ఈ అంశాన్ని డిఇఒ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. డిఇఒ ఆదేశాలు వచ్చేవరకు వేచి చూద్దామని తల్లిదండ్రులకు ఎంఇఒ సూచించారు.



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

ప్రజాశక్తి-కలికిరి

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని ఎస్ఐ దేవేంద్రకుమార్ తెలిపారు. శనివారం కలికిరి పట్టణంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. అహ్మదారాలు రోడ్డు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని, డ్రంక్అండ్ డ్రైవ్ చేయకూడదని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. రోడ్డు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ మహబూబ్ బాషా, హెడ్ కానిస్టేబుల్ కొండప్ప, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సహకార సంఘాల ద్వారా అభివృద్ధి

ప్రజాశక్తి - చాపాడు

సహకార సంఘాల ద్వారా రైతుల అభివృద్ధి సాధ్యపడుతుందని అల్లాడుపల్లె సహకార సంఘం బ్యాంక్ పర్సన్ ఇన్‌ఛార్జి బిపి సుగుణ పేర్కొన్నారు. శనివారం 102వ అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా స్థానిక అల్లాడుపల్లె రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ సహకార సంఘాల ద్వారా రైతులకు పలు రకాల రుణాలు అందించి, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. రైతులు సకాలంలో రుణాలు చెల్లించి సంఘాలను బలోపేతం చేసుకోవాలన్నారు. సిఇఒ జాన్ మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా ఖరీఫ్ సీజన్‌లో రూ. 2కోట్ల దీర్ఘకాలిక రుణాలు, పంట రుణాలను అందించేందుకు చర్యలు తీసు కుంటు న్నామన్నారు. కార్య క్రమంలో బ్యాంకు సిబ్బంది రంగా, రైతులు పాల్గొన్నారు.

చినుకు పడితే చిత్తడే చిత్తడి

-పట్టని సంబంధిత అధికారులు

ప్రజాశక్తి-కలకడ

మండలంలో పలు పంచాయతీలలో చినుకు పడితే రోడ్లన్నీ చిత్తడి చిత్తడిగా మారడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. నడిమిచర్ల పంచాయితీ అగ్రహారంలో బాలయ్యగారిపల్లి పంచాయతీ, ఎర్రయ్యగారిపల్లిలో జరికోనికి వెళ్లే దారి, మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే దారిలో వర్షపు నీరు నిలువ ఉండి రాకపోకలకు కష్టంగా మారింది. కొద్దిపాటి వర్షానికే రోడ్లన్నీ గుంతలమయంగా మారి, వర్షపు నీటితో నిండిపోతుందని స్థానికులు వాపోతున్నారు. ఈ దారిలో రావాలంటే భయంగా ఉందని వాహనాలు అదుపుతప్పి పడిపోయే ప్రమాదముందని ద్విచక్ర వాహనదారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎంపిడిఒ కార్యాలయానికి వెళ్లే దారిలో నీరు నిలవడమే కాకుండా మురికినీటి గుంతలు, కాలువలు ఉండడంతో ఆ దారిలో వెళ్లాలంటే భయంగా ఉందని దుర్వాసన వెదజల్లుతుండటంతో రోగాల బారిన పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ దారిలో వెళ్లే ఎంపిడిఒ కార్యాలయం సిబ్బంది చూసి చూడ నట్లు వ్యవహరించడం సరికాదని ప్రజలు విమర్శిస్తున్నారు. గతంలో పని చేసిన ఎంపిడిఒలకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గుంతల మయంగా ఉన్న రోడ్లను మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే దారిలో ఉన్న చెరువును తలపించే మురికినీటి గుంతలను తొలగించాలని కోరుతున్నారు.



ఎంపిడిఒ కార్యాలయానికి వెళ్లే దారిలో నిలిచిన మురుగు నీరు

దళితుల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్ : ఎమ్మెల్యే



రాజంపేట : జగ్జీవన్ రామ్‌కు నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే ఆకేపాటి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

దళితుల ఆశాజ్యోతి మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి తెలిపారు. జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతిని పురస్కరించుకొని వైఎస్‌ఆర్‌సిపి కార్యాలయంలో ఆకేపాటి ఆధ్వర్యంలో శనివారం వైసిపి నేతలు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ నేటి తరాలకు ఆదర్శప్రాయుడని అన్నారు. ఆయన కేవలం దళితులకు మాత్రమే కాక అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటు పడ్డారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి, వైసిపి నాయకులు దండుగోపి, జడ్‌పిటిసి దాసరిపెంచలయ్య, సత్యాల రావ ఎక్కవ్ర పాల్గొన్నారు. **నందలూరు:** భారత దేశ తొలి ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివని మండల సర్పంచ్ సంఘం అధ్యక్షులు, నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ అన్నారు. నాగిరెడ్డిపల్లె రోడ్లు భవనాల అతిథి గృహం సమీపంలో బాబుజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భీమామునిస్వామి, షేక్ మౌల, తుమ్మది శివశంకర్, హెచ్‌డి ప్రసాద్, శంకర, సుబ్బరాయుడు, గంగయ్య, ఫిట్టర్ సుబ్బ రాయుడు, రామాంజి, నరసింహులు పాల్గొన్నారు. **పీలేరు:** పీలేరులో ఎంఆర్‌పిఎస్, మాల మహానాడు ఐక్యవేదిక డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి వేడుక ఘనంగా నిర్వహించారు. శనివారం పీలేరు పట్టణం, యల్లంపంద క్రాస్‌లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం దగ్గర ఆయన చిత్రపటానికి వారు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పి జిల్లా నాయకులు ఎస్.సుధాకర్‌బాబు, సీనియర్ నాయకులు ముల్లంగి చంద్రయ్య, మాల మహానాడు ఐక్యవేదిక నాయకులు గుర్రం నారాయణ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసిన సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడు, మాజీ భారత ఉప ప్రధాని, వ్యవసాయ రంగంలో నూతన మార్పులు తీసుకొచ్చిన గొప్ప మేధావి జగ్జీవన్ రామ్ అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి నాయకులు బొమ్మల కుమార్, యువనాయకులు జగదీశ్, ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు సద్దల నవీన్ కుమార్ ఎంఆర్‌పిఎస్ ఎంఎస్‌పి జిల్లా, మండల నాయకులు సద్దల ప్రేమ్ కుమార్, కె. తిమ్మయ్య, ప్రసాద్, శ్రీకాంత్, నవీన్, మునిరాజ, నరసింహ, కృష్ణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.



పీలేరు : జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు

టీకాలతోనే వ్యాధుల నివారణ



మదనపల్లి: పెంపుడు కుక్కలకు టీకాలు వేస్తున్న పశు వైద్యాధికారులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

టీకాలతోనే అంటువ్యాధులను నివారించవచ్చునని పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు వై.విజయభాస్కర్‌రావు పేర్కొన్నారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ప్రాంతీయ పశు వైద్యశాలలో పెంపుడు కుక్కలకు ఉచిత రేబిస్ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులను జూనోసిస్ అంటారని తెలిపారు. సుమారు 250 రకాల వ్యాధులు జంతువుల ద్వారా మనుషులకు సంక్రమిస్తాయని వీటిలో క్షయ, మెద డువాపు, బ్రుసెల్లోసిస్, ఆంత్రాక్స్, ర్యాబిస్ ముఖ్యమైనవని తెలిపారు. ఫ్రాన్స్ శాస్త్రవేత్త లూ యిస్‌పాశ్చర్ 1885 జూలై 6న పిచ్చికుక్క కాటుకు బాలుడికి మొట్టమొదటిసారిగా వ్యాధి నిరోధక టీకా వేశారని, నాటి నుంచి జూలై 6న ప్రపంచ జూనోసిస్ దినోత్సవంగా జరుపు కుంటున్నామని వివరించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో 69 పెంపుడు కుక్కలకు టీకాలు వేసినట్లు తెలిపారు. వారం రోజులు పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ కె.ప్రతాప్, పశువైద్యాధికారి డాక్టర్ కె.భాగ్యవతి, జెవిఒ వరదయ్య, హరిబాబు,భాషా, వాణి పాల్గొన్నారు. **కలికిరి:** టీకాలతోనే అంటువ్యాధులను నివారించవచ్చునని పశుసంవర్ధక శాఖ ఉపసం చాలకులు వెంకటమునినాయుడు పేర్కొన్నారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురష్కరించుకొని శనివారం ప్రాంతీయ పశువైద్యశాల, పాలెం మహల్ పశువైద్యశాలల్లో పెంపుడు కుక్కలకు ఉచిత రేబిస్ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులను జూనోసిస్ రోగాలు అంటారని సుమారు 250 రకాల వ్యాధులు జంతువుల ద్వారా మనుషులకు సంక్ర మిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 పెంపుడు కుక్కలకు టీకాలు వేయడం జరిగిందని, వారంరోజుల పాటు ఈ కార్యక్రమం కొనసా గుతుందని తెలిపారు. కార్య క్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు. **మద నపల్లె అర్బన్ :** పెంపుడు కుక్కలకు ప్రతి సంవత్సరం యాంటి రేబీస్ టీకాలు తప్పనిసరిగా వేయించాలని పశుసంవర్ధకశాఖ ఉప సంచాలకులు డాక్టర్ సత్యానారాయణ తెలిపారు. మదనపల్లె ఏరియా పశువైద్యశాల నందు ప్రపంచ జునాసిస్ దినోత్సవం నిర్వహించారు. ఈ దినోత్సవం సందర్భంగా కుక్కలకు ఉచిత రేబిస్ నిరోధక టీకాల కార్యక్రమం చేపట్టి దాదాపు120 కుక్కలకు వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో ఏరియా పశువైద్యశాల సహాయ సంచా లకులు డాక్టర్ రోహిణి, డాక్టర్ విశ్వేశ్వర్‌రెడ్డి, పశు వైద్య డాక్టర్లు శీరీన్ లారెన్స్, దివ్య వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ ఎస్.నరసింహారెడ్డి, జెవిఒ అనిల్, ఖాదం వలీ, శాంతి, సిబ్బంది పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో జూనోసిస్ దినోత్సవాన్ని నిర్వహించారు. పశు సంవర్తక శాఖ ఎడి డాక్టర్ సుమిత్ర, 30 కుక్కలకు ఆంటీ రేబిస్ వ్యాక్సిన్ టీకాలు వేశారు. జంతు వుల నుంచి మనుషులకు వచ్చే వ్యాధులు జూనోటిక్, రేబిస్, బ్రూసిల్లర్స్, ఆంత్రాస్ వంటి వ్యాధుల గురించి ప్రజలకు వివరించారు. పెంపుడు కుక్కలకు తప్పకుండా యాంటీ రేవిస్ వ్యాక్సిన్ టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

డ్రెయినేజీ సమస్య పరిష్కారానికి ప్రత్యేక కృషి

- కమిషనర్ పి.ఆర్.మనోహర్ వెల్లడి

ప్రజాశక్తి- బి.కొత్తకోట

బి.కొత్తకోట నగర పంచాయతీలో డ్రెయినేజీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు కమిషనర్ పి.ఆర్.మనోహర్ పేర్కొన్నారు. శనివారం ఎఇ రాజేంద్రతో కలిసి పట్టణంలోని బైపాస్ రోడ్డు రాఘవేంద్ర వీధి ప్రాంతాల్లో నెలకొన్న డ్రెయినేజీ సమస్యలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పంచాయతీలోని ప్రధాన సమస్య అయినటువంటి డ్రైనేజీలుపై దృష్టి సారించి ప్రజలకు ఇబ్బంది లేకుం డా చూస్తున్నామన్నారు. ముఖ్యంగా మురుగునీటి కాలువల మర మ్మతులు, అసంపూర్తిగా మిగిలిపోయిన డ్రెయినేజీ నిర్మించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పట్టణ ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సుకు తొలి ప్రాధా న్యతమ స్తున్నామని చెప్పారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా నగర పంచా యతీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని అన్నారు. పట్ట ణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక కార్యాచరణ చేపడు తున్నామన్నారు. ఇందులో ప్రజ లను సైతం భాగస్వాములు చేస్తు న్నామని ఆయన స్పష్టం చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందుకు ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ సూచించారు. కార్య క్రమంలో నగర పంచాయతీ ఎఇ రాజేంద్ర, జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, సిబ్బందిపాల్గొన్నారు.



డ్రెయినేజీ పనులను పరిశీలిస్తున్న కమిషనర్

జిఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - రాయచోటి

గిరిజన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా జె.సి. ఆంజనేయులు, జిల్లా కార్యదర్శిగా బుక్కే వినోద్ నాయక్, రాయలసీమ జి ఎస్ఎఫ్ ఇన్‌ఛార్జిగా పోలూరు రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ అధ్య క్షులు నాగేంద్ర నాయక్ చౌహాన్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పూజారి రెడ్డి శేఖర్ మాట ్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్, రాయలసీమ వ్యాప్తంగా ఉన్న గిరిజన, ఆదివాసీ, విద్యార్థుల సమస్యల సాధన కోసం గిరిజన స్టూడెంట్స్ ఫెడరేషన్ పనిచేస్తుందని అన్నారు. భవిష్యత్తులో రాజీ లేని పోరాటాలకు శ్రీకారం చుడ తామని వారు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఎస్‌టి, బిసి, ఎస్‌సి సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.



నియామక పత్రాన్ని అందుకుంటున్న వినోద్

నిధుల వ్యయంపై కొనసాగుతున్న విచారణ

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు గ్రామ పంచాయతీలో నిధులు దుర్వినియోగంపై అధి కారులు చేపట్టిన విచారణ రెండవ రోజు కూడా కొన సాగింది. కలెక్టర్, డిపి ఒలు మదనపల్లె డిఎల పిఒలు నాగరాజ నేతృత్వంలో ఐదుగురు అధి కారుల బృందానికి విచారణ బాధ్య తలను అప్పగించారు. శుక్రవారం నుంచి రికార్డులు పరిశీలిస్తున్న అధికారుల బృందం తమ విచారణను శనివారం కూడా కొనసాగించింది. 2021-22 ఆర్థిక సంవత్సరం మొదలు ఇటీవల కాలం వరకు పీలేరు గ్రామ పంచాయతీకి అందిన నిధులు, వాటి వినియోగంపై వారు తమ తనిఖీలను ఆరంభించారు. బృంద నాయకుడిగా మదనపల్లె డిఎల్‌పిఒ నాగరాజు, సభ్యులుగా కలికిరి మండల ఇఒపిఆర్‌డి పరశురాం, నాగిరెడ్డిపల్లె పంచాయతీ కార్యదర్శి హరి, మదనపల్లె డిఎల్‌పిఒ కార్యాలయ జూనియర్ సహాయకులు ఉదయ్ కిరణ్, నవీన్ రాజు వ్యవహరిస్తున్నారు.



పంచాయతీలో విచారణ చేస్తున్న అధికారులు



రైల్వేకోడూరు: బిల్ బుక్‌ను పరిశీలిస్తున్న సాయిరెడ్డి

అనుమతి పొందిన ఎరువులనే విక్రయించాలి

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

అనుమతి పొందిన ఎరువులు, పురుగు మందులనే దుకాణదారులు విక్రయించాలని కర్నూలు వ్యవసాయ సంచాలకులు సాయిరెడ్డి అన్నారు. శనివారం రైల్వే కోడూరు పట్టణంలోని ఎరువులు, పురుగుమందుల దుకాణాలను గుంటూరు వ్యవసాయ కమిషనరేట్ ఏర్పాటుచేసిన సర్ప్రైజ్ ఇన్స్పెక్షన్ స్క్వాడ్ ఆకస్మిక తనకి నిర్వహించారు. దుకాణాలలో స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్, గోదాములలో స్టాక్‌లను పరిశీలించారు. అనుమతి పొందిన ఎరువులు, పురుగు మందులు దుకాణాలలో విక్రయిస్తున్నారా లేదా అని వారు పరిశీలించారు. ఈ తనిఖీలలో భాగంగా ఆంధ్ర ఆగ్రో ఏజెన్సీస్‌లో ఫారం నిర్ణీత కాలపరిమితి ముగిసిన మహదన్ అగ్రిటెక్ లిమిటెడ్ సరుకు ఉన్నందున రూ.6,88,100లు విలువగల స్టాక్‌ను నిలు పుదల చేశారు. ఎరువులు పురుగు మందుల దుకాణం దారులు ప్రభుత్వ నిబంధనలను అతి క్రమించి, అనుమతి లేని పురుగు మందులను అధిక ధరలకు విక్రయిం చినట్లయితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో తిరుపతి ఎస్ఐ ఎం. రామ కృష్ణ నాయక్, స్థానిక వ్యవసాయశాఖ అధికారి జి సుధాకర్, సి.రమేష్‌రాజు పాల్గొ న్నారు.

విజిలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-పుల్లంపేట : మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను శనివారం కర్నూలు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.సాయిండ్డి, విజిలెన్స్ అధికారులు ఎం.రామకృష్ణనాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మండల పరిధిలో ఎరువుల దుకాణాలను తనిఖీ నిర్వహిస్తుండగా మండల వ్యాప్తంగా 17 లక్షల విలువైన 84.295 టన్నుల ఎరువులను అమ్మకపు నిలు పుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎరువు దుకాణాల్లో ఎరువు బస్తాలను మార్కెట్ విలువ కంటే అధిక ధరలు అమ్మితే తమ దృష్టికి వచ్చిన ఎడల దుకా ణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి మోటార్ల సర్వీస్ వైరు చోరీ

-రెండు గంటల్లో మోటార్‌కు మరమ్మతులు
-సంతోషంలో గ్రామ ప్రజలు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధి లోని రెడ్డిపల్లిపేట గ్రామంలో మంచినీటి కోసం ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన మాజీ సర్పంచ్ రొంపిచర్ల మురళి 24 గంటల్లో మోటారుకు మరమ్మతులు చేయించి గ్రామ ప్రజలకు నీరు అందిం చారు. వివరాల్లోకి వెళితే శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు మోటారు సర్వీస్ వైర్ దొంగిలించారు. శనివారం ఉదయం మోటారుకు వేయడానికి వెళ్లిన గ్రామ ప్రజలు గమనించి ఎవరో గుర్తు తెలియని దొంగలు వైరును దొంగి లించారని గుర్తించారు. గ్రామ సమస్యను గమనించిన మాజీ సర్పంచ్ వెనువెంటనే సర్వీస్ వైరును తీసుకువచ్చి అప్పటికప్పుడే మెకానిక్‌ను పిలిపించి మరమ్మతులు చేయించి నీరు అందించారు. ఈ సందర్భంగా మురళి మాట్లా డుతూ గ్రామ ప్రజల సమస్యలే తమ ఎజెండా అని, గ్రామ ప్రజలు ఎటువంటి సమస్యలు ఎదుర్కొంటున్న తమ దృష్టికి తీసుకుని వస్తే పరిష్క రించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నరసాపురం భాను గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



మోటర్‌కు మరమ్మతులు చేయిస్తున్న మురళి



భూ ఆక్రమణకు పాల్పడిన స్థలాన్ని పరిశీలిస్తున్న తహశీల్దార్

ప్రభుత్వ భూమి ఆక్రమణ అడ్డుకున్న తహశీల్దార్

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు మండలం, ముడుపులవేముల గ్రామం, దిగువ ఎల్లంపల్లి సమీపంలో చోటు చేసుకున్న ప్రభుత్వ భూమి ఆక్రమణను మండల తహశీల్దారు మహబూబ్ బాష అడ్డుకున్నారు. గత రెండు రోజులుగా స్థానిక రైతు తన పొలం పక్కనే సర్వే నెంబర్ 1145లో ఉన్న ప్రభుత్వ భూమిలోకి చొరబడి, ఓ గుట్టను జెసిబి సాయంతో చదును చేస్తున్న సమాచారం శనివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. స్థానిక తహశీల్దారు తన సిబ్బందితో కలిసి హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. తహశీల్దారు, రెవెన్యూ సిబ్బంది అక్కడికి చేరుకుని భూ ఆక్రమణను అడ్డుకున్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతమైతే చర్యలు తప్పవని చెప్పారు. ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేకుండా ఎవరూ ప్రవేశించకూడదని, అలా ఎవరైనా ప్రవేశిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చ రించారు. కార్యక్రమంలో తహశీల్దారుతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కడప-బెంగళూరు రైల్వేలైన్ పనులు చేపట్టండి

ప్రజాశక్తి సుండుపల్లె

వెనుకబడిన రాయలసీమ ప్రాంతం సమగ్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 2008-09లో మంజూరు చేసిన కడప-బెంగళూరు నూతన రైల్వేమార్గం పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి శనివారం ఒక ప్రకటన ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఆ రైల్వే లైన్లు వెనుకబడిన రాయలసీమ సమగ్రాభివృద్ధికి ఎంతో అవసర మని, 50 శాతం నిధులు కేంద్రం, 50 శాతం నిధులు రాష్ట్రం భరించే షరతులతో ఈ ప్రాజెక్టు మంజూరైందని ఆయన తెలిపారు. కడప నుంచి పెండ్లిమర్రి వరకు 21 కిలోమీటర్లు రైల్వే లైన్ పూర్తయిందని ఆయన తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వాటా నిధులు ఇవ్వని కారణంగా రైల్వేశాఖ పనులు నిలిపివేసిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన చంద్రబాబు ప్రభుత్వం తన వాటాగా ఇవ్వాల్సిన నిధులు వెంటనే విడుదల చేసి పనులు తిరిగి ప్రారంభం అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేసారు.కడప-రాయచోటి-మదనపల్లె-బెంగుళూరు రైల్వే లైన్ ద్వారా లబ్ధి పొందగల ప్రాంతంలోని ప్రజలు, ప్రజా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, రాయలసీమ అభివృద్ధికి కలిసి వచ్చే పార్టీలన్నింటినీ కలుపుకొని భారీ ఎత్తున రైలు మార్గం కొరకు ధర్నాలు, దీక్షలు చేయడానికి ప్రజలు ఉద్యమానికి సంసిద్ధం కావాలని, వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయం నెరవేర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

చట్టం ముందు అందరూ సమానులే

- జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి భార్గవి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్ : చట్టం ముందు అందరూ సమానులే అని జమ్మలమడుగు జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి భార్గవి తెలిపారు. స్థానిక సబ్ జైలును శనివారం జడ్జి సందర్శించారు. ఈ సందర్భంగా భార్గవి మాట్లాడుతూ ఖైదీలు సత్ప్ర వర్తనతో మెలగాలని సూచించారు. లోక్ అదాలత్‌పై అవగాహన కలిగి ఉండా లన్నారు. వాటి ద్వారా కేసులు రాజీ మార్గాన పరిష్కరించు కోవచ్చ న్నారు. 498 ఎ, మోటర్ బైక్‌ల ప్రమాదాల గురించి వివరించారు. కార్యక్రమంలో సబ్‌జైల్ సూపరింటెండెంట్ హర్షవర్ధన్‌రెడ్డి, న్యాయవాది పాలాజి రవి, బివి సుబ్బారావు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.